7

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు

### పార్టు - ఎ & బి

తరగతి : 7) (మార్కులు: 80) (సమయం: 2.45 ని॥

మార్కులు: 60 పార్టు - ఎ

విద్యార్థులకు సూచనలు:

1) విద్యార్థులు ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 ని॥లు సమయం ఇవ్వాలి.
2) విద్యార్థి విభాగం-అ (పార్ట్-ఎ)కి సంబంధించిన జవాబులు నిర్దేశించిన సమాధాన పత్రంలో రాయాలి. విభాగం-ఆ (పార్ట్-బి)కి సంబంధించిన జవాబులు అదే ప్రశ్నపత్రంలో రాసి, విభాగం-అ (పార్ట్-ఎ) సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.
3) విభాగం-ఆ (పార్ట్-బి)కి సంబంధించిన జవాబులు విభాగం-అ (పార్ట్-ఎ) సమాధాన పత్రంలో రాసినట్లయితే మార్కులు ఇవ్వబడవు.

* * *

*I. అవగాహన-ప్రతిస్పందన:*

1. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి భావము రాయండి. 1×8=8

సత్యసూక్తి ఘటించు ధీజడిమ ............సకలార్థసాధకంబు

(లేదా)

కలిమిగల లోభి .................. గువ్వలచెన్నా!

2. క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4

'మహారాజా! నీ రాజ్యంలో ఎక్కడా ఆకలిదప్పికలు లేకుండా చూడు. సత్రాలు, చావడులు పెంచు చెరువులు తవ్వించు. అడిగిన వాళ్ళకు లేదనకుండా అన్నం పెట్టు. ఏ దానమైనా అన్నదానంతో సరికాదని గుర్తించు. ఎవరి శక్తికి తగినట్టుగా వాళ్ళు అన్నదానం చేసేలా నీ ప్రజల్ని ప్రోత్సహించు. ఆకలిగొన్న వారికి కడుపారా అన్నం పెట్టి, వాళ్ళు తృప్తిగా తింటూంటే అది చూసి మురిసి పోవడం గొప్ప అదృష్టం. గొప్ప అనుభవం. రాజుల సొమ్ము బీదసాదలకు, బడుగుజీవులకు, అన్నార్తులకు, అనాథలకు, అవిటివారికి ఆదరవు కావాలి. అక్కరకు రావాలి. అదే ముక్తికి మార్గం' అని వశిష్ఠుడు శ్వేతరాజుకు చెప్పాడు.

[ Turn Over...

ప్రశ్నలు:

అ) అన్ని దానాలలో గొప్పదానం ఏది?

ఆ) రాజుల సొమ్ము ఎవరిని ఆదరువు కావాలి?

ఇ) పై గద్యంలో మాటలను వశిష్ఠుడు ఎవరికి చెప్పాడు?

ఈ) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**3. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4**

చిత్రలేఖనము, సంగీతము, శిల్పం, నృత్యం, కవిత్వం వంటివి లలితకళలు. భావం మనస్సుకు హత్తుకొనే రకంగా బొమ్మను గీయడం చిత్రలేఖనం. వీనులవిందుగా ఉండే గానకళ సంగీతం. మనలను కదలకుండా అనేక భావాలను మనసుకు అందించే కళ శిల్పకళ. రాగ, తాళ, లయలకు తగిన విధంగా అభినయం చేయడం నృత్యకళ. ఒక భావాన్ని సూటిగా చెప్పకుండా మాటల వెనుక మరుగుపరచి మనసుకు ఉల్లాసం కలిగించే విధంగా పదాలను కూర్చి చెప్పేదే కవిత్వం.

ప్రశ్నలు:

అ) వేటిని లలితకళలు అంటారు ?

ఆ) కవిత్వం ప్రత్యేకత ఏమిటో తెల్పండి?

ఇ) వీనులవిందుగా ఉండే కళ ఏది ?

ఈ) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**4. ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4**

ప్రతిమలు రచించి యొక మహారాజు చరిత
వల్లె వేయింపగలవు చూపరుల చేత
గవనమున జిత్రములు గూర్చు కవికి నీకు
దారతమ్యంబు లేదబద్ధంబుగాదు.

ప్రశ్నలు:

అ) ప్రతిమలు రచించి శిల్పి ఎవరి చరితను చెప్పగలడు?

ఆ) శిల్పి చూపరుల చేయ ఏమి చేయించగలడు?

ఇ) శిల్పికి, ఎవరికి తారతమ్యం లేదు?

ఈ) ఈ పద్యం ఆధారంగా ఒక ప్రశ్నను తయారుచెయ్యండి.

[ Contd...3

5. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4

సిరి తా వచ్చిన వచ్చును
సలలితముగ నారికేళ సలిలము భంగిన్
సిరితా పోయిన పోవును
కరిమ్రింగిన వెలగపండు కరణిని సుమతీ!

ప్రశ్నలు:

అ) 'సిరి' ఎట్లా వస్తుంది?

ఆ) 'సిరి' ఎలా పోతుంది ?

ఇ) ఈ పద్యాన్ని చదివి నీవు ఏమి గ్రహించావు?

ఈ) ఈ పద్యము ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

*II. వ్యక్తీకరణ–సృజనాత్మకత:*

**క్రింది ఇవ్వబడిన లఘు ప్రశ్నలకు జవాబులు రాయుము.** 2×2=4

6. పిల్లల ప్రవర్తన ఎలా ఉండాలని రచయిత కోరుకున్నాడు ? ఎందుకు ?

7. "విద్యనేర్చినయేని వివేకియగును" అన్న విషయాన్ని సమర్థిస్తూ రాయండి.

**క్రింది ప్రశ్నలలో ఒక్కొక్కదానికి వ్యాసరూపంలో జవాబులు రాయండి.** 4×8=32

8. భారతదేశం గొప్పతనాన్ని గురించి, మీ సొంత మాటలలో రాయండి.

*(లేదా)*

శిల్పి గొప్పవాడని నిరూపిస్తూ సవివరంగా రాయండి.

9. 'అతిథి మర్యాద' కథ ఆధారంగా మానవులు అలవర్చుకోవలసిన మంచిగుణాలు రాయండి.

*(లేదా)*

చెడ్డవాళ్ళతో స్నేహం చేయడం వలన కలిగే నష్టాలు వివరించండి.

[ Turn Over...

10. "ఎందుకు పారేస్తాను నాన్నా?" కథను సంక్షిప్తంగా సొంతమాటల్లో రాయండి.

(లేదా)

సుశీల్, సాగర్, సునీతల వలే మీ మిత్రులతో కలిసి వృద్ధాశ్రమానికి ఎలా సాయపడతారో ఆలోచించిరాయండి

11. 'నిజం, నిజం'. పాఠ్యాంశం ఆధారంగా రచయితకు, శ్రీనుకు మధ్య జరిగే సంభాషణను రాయండి.

రచయిత : ఏం కావాలిరా సీనూ!

శీను : ఈ నాలుగు రోజులూ ఇంటి దగ్గర ఉండి వస్తాను....

(లేదా)

అ) సోదరి వివాహం సందర్భంగా వారం రోజులు సెలవు కోరుతూ మీ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి లేఖ రాయండి.

Regd. No. : ______ **7-A** Marks : ______

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## ప్రథమ భాష - తెలుగు
### పార్టు - బి

**తరగతి : 7)** **(మార్కులు: 20)**

| విద్యా ప్రమాణాలు | అవగాహన-ప్రతిస్పందన | వ్యక్తీకరణ-సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 నుండి 5 = 5 | 6 నుండి 11 = 6 | 20 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు: ........................ సెక్షన్: .................. రోల్ నం.: ........................

విద్యార్థులకు సూచనలు:

1) ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2) విభాగం-అ (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి, విభాగం-అ (పార్ట్-ఎ) కి సమాధాన పత్రమును జతచేసి ఇవ్వవలెను.

* * *

*III. భాషాంశాలు: (20 మార్కులు)* *20×1=20*

ఈ క్రింది వాక్యాలలో గీత గీసిన పదాలకు తగిన జవాబు గుర్తించండి.

1. భారతీయులు కొన్నాళ్ళు <u>దాస్యజీవితం</u> గడిపారు. (అర్థం గుర్తించండి) (   )
   1) శాంతి 2) బానిసత్వం 3) ధనికులు 4) స్వతంత్రం
2. పేదవారు ఆకలితో <u>అలమటిస్తున్నారు</u> (అర్థం గుర్తించండి) (   )
   1) బాధపడడం 2) ఆనందపడడం
   3) ఆశ్చర్యం 4) సంతోషం
3. నేను ఏ విషయంలోనైనా <u>సత్యాన్ని</u> గ్రహిస్తాను. _____ గ్రహించను. (   )
   (వ్యతిరేకపదాన్ని గుర్తించండి)
   1) తప్పు 2) ఒప్పు
   3) అసత్యము 4) దోషము

**[ Turn Over...**

4. నేను అసంతృప్తితో బాధపడుతున్నాను. _____ ఉంటే మనిషికి మంచిది. ( )
**(వ్యతిరేక పదాన్ని గుర్తించండి)**
1) తృప్తి 2) సగం 3) అసహనం 4) పూర్తి

5. 'సముద్రం మీద ఓడలు ప్రయాణిస్తాయి. అంబోధికి అంతం లేదు. ( )
**(సమానార్థక పదాలను గుర్తించండి.)**
1) సముద్రం, అంబోధి 2) సంద్రం, నది
3) ఓడ, అంతం 4) సముద్రం, అంతం

6. సర్వవేళల విద్య ప్రధానము **(పర్యాయ పదాలు గుర్తించండి)** ( )
1) చదువు, విద్దె 2) విరియ, విద్య
3) నేర్పు, నైపుణ్యం 4) స్వీకరించు, అందించు

7. అన్నదానం పున్నెం కల్గిస్తుంది. **(ప్రకృతి పదం గుర్తించండి)** ( )
1) పుణ్యము 2) ప్రేమ 3) ద్వేషం 4) అసూయ

8. కరెంటు స్తంభాలు దగ్గర జాగ్రత్త వహించాలి. ( )
**(వికృతిని గుర్తించండి)**
1) శబ్దము 2) సద్దు 3) కంబాలు 4) తీగలు

9. 'మా ఊరిలో రామాలయం' ఉన్నది. ( )
**(పదాన్ని విడదీయండి)**
1) రామ + ఆలయం 2) రామా + లయం
3) రామా + అలయం 4) రామా + లయాలు

10. 'సూర్యోదయం' అయింది. ( )
**(గీత గీసిన పదం ఏ సంధి)**
1) సవర్ణదీర్ఘ సంధి 2) గుణ సంధి
3) ఉకార సంధి 4) అకార సంధి

[ Contd...3

11. ఇంద్రధనుస్సు ఏడు రంగులు కలిగి ఉంటుంది. ( )

**(గీత గీసిన పదం విగ్రహ వాక్యము గుర్తించండి)**

1) ఏడు సంఖ్య గల రంగులు 2) ఎనిమిది సంఖ్య గల రంగులు

3) తొమ్మిది సంఖ్య గల రంగులు 4) పది సంఖ్య గల రంగులు

12. ఆ అక్కాచెల్లెళ్ళు కలసిమెలసి జీవిస్తున్నారు. ( )

**(గీత గీసిన పదం సమాసం పేరు గుర్తించండి)**

1) ద్విగు సమాసము

2) ద్వంద్వ సమాసము

3) బహువ్రీహి సమాసము

4) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము

13. గీత అనే అమ్మాయి చాలా తెలివైనది. ( )

**(గీత గీసిన పదం ఏ భాషాభాగమో గుర్తించండి)**

1) విశేషణం 2) క్రియ 3) సర్వనామం 4) నామవాచకం

14. మామిడిపండు తియ్యగా ఉంది. ( )

**(గీత గీసిన పదం ఏ భాషాభాగమో గుర్తించండి)**

1) నామవాచకం 2) క్రియ

3) విశేషణం 4) అవ్యయం

15. ఈ క్రింది వానిలో పంచమీ విభక్తి ప్రత్యయములు గుర్తించండి. ( )

1) డు, ము, వు, లు 2) చేతన్, చేన్

3) కొఱకున్, కై 4) వలనన్, కంటె, పట్టి

16. నా తో పాఠశాలకు వస్తావా అని నా స్నేహితురాలు అడిగింది ( )

**(గీత గీసిన ప్రత్యయం ఏ విభక్తికి చెందినది)**

1) ప్రథమా 2) ద్వితీయ

3) తృతీయ 4) చతుర్థీ

17. 'నీవు లోపలికి రావచ్చు" ఇది ఏ అర్థక వాక్యం ( )

1) సామర్థ్యార్థకం 2) నిషేదార్థకం

3) అనుమత్యర్థకం 4) ఆశ్చర్యార్థకం

18. 'విద్యార్థులు చెడు మాట్లాడవద్దు.' ఇది ఏ అర్థక వాక్యం ( )

1) ఆశ్చర్యార్థకం 2) సామర్థ్యార్థకం

3) అనుమత్యర్థకం 4) నిషేధార్థకం

19. గుహల శ్రేణి: *(సొంత వాక్య ప్రయోగము చేయండి)*

______________________________

______________________________

20. నైపుణ్యం కల్గివుండడం: *(సొంత వాక్య ప్రయోగము చేయండి)*

______________________________

______________________________